RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 01 సంచిక - 309 పేజీలు - 04 వెల - 05/- శుక్రవారం19 జూలై 2024



## షర్మిలను విమర్శిస్తే మీ పదవులు గల్లంతే.!

ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 18:
వైఎస్సార్ తనయ వైఎస్ షర్మిలకు కేంద్ర కాంగ్రెస్ వద్ద ఉన్న పలుకుబడి ఎంతో ఒక్క సంఘటనతో తెలిసి వచ్చింది.
ఎన్నికలు అయిపోయాక వైఎస్ షర్మిల మీద ఘాటు విమర్శలు చేస్తూ ఏకంగా మీడియాకు ఎక్కిన ఇద్దరు కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్లతో సహా మొత్తం నలుగురిని తొలగిస్తూ ఏఐసీసీ క్రమశిక్షణా సంఘం తాజాగా చర్యలు తీసుకుంది.
దాంతో కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్లుగా ఉన్న సుంకర పద్మశ్రీ, రాకేష్ రెడ్డి, జంగా గౌతమ్, మస్తాన్ వలీల పదవులు పోయాయి. ఇందులో పద్మశ్రీ రాకేష్ రెడ్డి మాత్రమే షర్మిల మీద బాహాటంగా కామెంట్స్ చేశారు. పద్మశ్రీ అయితే హై కమాండ్ ఇచ్చిన ఎన్నికల ఫండ్స్ సరిగ్గా ఖర్చు చేయలేదని షర్మిల మీద తీవ్ర ఆరోపణలు చేసారు.ఆమె పనితీరుని సైతం ప్రశ్నించారు.

## శ్వేత పత్రాల విడుదలపై..
# గేరు మార్చిన సీఎంచంద్రబాబు..!



అమరావతి **జులై 18,** ఆంధ్ర ప్రగతి :
ఏపీలో కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చాక పలు కీలక నిర్ణయాలు వెలువడుతున్నాయి. అదే సమయంలో గత వైసీపీ పాలనపై శ్వేతపత్రాలు కూడా విడుదలవుతున్నాయి. ఇప్పటికే అమరావతి, పోలవరం, మైనింగ్, సహజవనరుల దోపిడీపై శ్వేతపత్రాలు విడుదల చేసిన సీఎం చంద్రబాబు.. వైసీపీ పాలనలో ఆయా రంగాల్లో రాష్ట్రం ఎలా నష్టపోయిందో వివరించే ప్రయత్నం చేస్తున్నారు. అయితే ఇవాళ మాత్రం చంద్రబాబు శ్వేతపత్రాలపై అనూహ్య నిర్ణయం తీసుకున్నారు.
రాష్ట్రంలో అధికారంలోకి రాగానే గత వైసీపీ పాలనపై 7 నుంచి 8 శ్వేతపత్రాలు విడుదల చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. ఇందులో గత వైసీపీ పాలనలో ఆయా రంగాల్లో చోటు చేసుకున్న అక్రమాలను గణాంకాలతో సహా అధికారుల నుంచి తీసుకుని శ్వేతపత్రాల రూపంలో విడుదల చేస్తున్నారు. అయితే ఇప్పటికే విడుదల చేసిన శ్వేతపత్రాల్ని చంద్రబాబు సచివాలయం నుంచి విడుదల చేశారు. ఇదే క్రమంలో ఇవాళ శాంతిభద్రతలపై శ్వేతపత్రం విడుదలకు సిద్ధమయ్యారు. కానీ హఠాత్తుగా వెనక్కి తగ్గారు.
రాష్ట్ర ప్రభుత్వం వెలువరిస్తున్న శ్వేతపత్రాల్లో మిగిలిన మూడింటిని అసెంబ్లీలో విడుదల చేయాలని నిర్ణయించినట్లు సమాచార పౌరసంబంధాల శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. ఇందులో శాంతి భద్రతలు, ఆర్థిక, ఎక్సైజ్ శాఖల శ్వేతపత్రాలు ఉన్నాయి. వీటిని త్వరలో ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో విడుదల చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. అయితే ఈ నిర్ణయం వెనుక అసలు కారణం వేరే ఉందనే చర్చ జరుగుతోంది.
రాష్ట్రంలో కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చాక వరుసగా చిన్నారులపై అత్యాచారాలు, ప్రత్యర్థి వైసీపీ నేతలపై దాడులు చోటు చేసుకుంటున్నాయి. విన్న వినుకొండలో వైసీపీ నేత రషీద్ నరికివేత, ఇవాళ పుంగనూరులో రాళ్ల దాడి ఇలా వరుసగా శాంతిభద్రతలను ప్రశ్నించేలా ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో శాంతిభద్రతలపై శ్వేతపత్రం ఇస్తే విపక్షాలు టార్గెట్ చేసే అవకాశం ఉండటంతో వెనక్కి తగ్గారని చెప్తున్నారు. ఎలాగో దీనిపై వెనక్కి తగ్గారు కాబట్టి మిగిలినవి కూడా అసెంబ్లీలోనే ఇచ్చేస్తే మీడియా ప్రశ్నలతో ఇబ్బంది ఉండదని భావించినట్లు కనిపిస్తోంది.

# ఏపీలో రాక్షస పాలన కొనసాగుతోంది.!

**-మాజీ సీఎం జగన్.**

ఆంధ్ర ప్రగతి తాడేపల్లి జూలై 18:
ఆంధ్రప్రదేశ్‌లో రాక్షస పాలన కొనసాగుతోందని, లా అండ్ ఆర్డర్ అన్నది ఎక్కడా కనిపించడంలేదని మాజీ ముఖ్యమంత్రి జగన్ అన్నారు. ప్రజల మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని చెప్పారు.రాష్ట్రంలో దిగజారిన శాంతిభద్రతల పరిస్థితులపై దృష్టిపెట్టాలని ప్రధానమంత్రి మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకి విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు.వైఎస్సార్‌సీపీని అణగదొక్కాలన్న కోణంలో ఈ దారుణాలకు పాల్పడుతున్నారని తెలిపారు.
కొత్త ప్రభుత్వం వచ్చి నెలన్నర రోజుల్లోనే ఆంధ్రప్రదేశ్ అంటే హత్యలు, అత్యాచారాలు, రాజకీయ కక్షలతో చేస్తున్న దాడులు, విధ్వంసాలకు చిరునామాగా మారిపోయిందని చెప్పారు. నిన్నటి వినుకొండ హత్య ఘటన దీనికి పరాకాష్ఠ అని తెలిపారు. నడిరోడ్డుపై జరిగిన ఈ దారుణ కాండ ప్రభుత్వానికి సిగ్గుచేటని అన్నారు. ముఖ్యమంత్రి సహా బాధ్యతతో వ్యవహరించాల్సిన వ్యక్తులు రాజకీయ దురుద్దేశాలతో వెనకుండి ఇలాంటి దారుణాలను ప్రోత్సహిస్తున్నారని



తెలిపారు.
ఎవరి స్థాయిలో వాళ్లు రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ, పోలీసు సహా యంత్రాంగాలన్నింటినీ నిర్వీర్యం చేశారని అన్నారు. దీంతో నేరగాళ్లు, హంతకులు చెలరేగిపోతున్నారని చెప్పారు. అధికారం శాశ్వతం కాదని, హింసాత్మక విధానాలు వీడాలని చంద్రబాబును గట్టిగా హెచ్చరిస్తున్నానని అన్నారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత జరిగిన హింసాత్మక ఘటనలపై కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలతో ప్రత్యేక విచారణ జరగాల్సిన అవసరం ఉందని చెప్పారు.

### తాడేపల్లికి చేరుకోనున్న జగన్

వినుకొండ ఘటన నేపథ్యంలో ఇవాళ మధ్యాహ్నం 3 గంటలకు బెంగళూరు నుంచి తాడేపల్లి చేరుకోనున్నారు వైఎస్ జగన్. అనంతరం పార్టీ నేతలతో సమావేశమయ్యే అవకాశం ఉంది.వైఎస్సార్‌సీపీ కార్యకర్తలెవ్వరూ అధైర్యపడొద్దని అన్నిరకాలుగా అండగా ఉంటామని భరోసా ఇస్తున్నానని తెలిపారు. వినుకొండలో టీడీపీ కార్యకర్తల చేతిలో హత్యకు గురైన రషీద్ కుటుంబానికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నానని అన్నారు.రత్నభాండాగారం మూడో గదిని తెరిచిన అధికారులు

## రాజధాని లేని రాష్ట్రంగా మార్చేసింది.. వైసిపి ప్రభుత్వమే.!

**-దేవాదాయ శాఖమంత్రి ఆనం రామ నారాయణరెడ్డి సంచలన వ్యాఖ్యలు.**

**-రాష్ట్ర ప్రజల సంపదను ఇష్టమొచ్చినట్లు దోచుకున్నారని ధ్వజమెత్తారు.**



ఆంధ్ర ప్రగతి నెల్లూరు జులై 18:
ఏపీని రాజధాని లేని రాష్ట్రంగా మార్చేసింది వైఎస్సార్సీపీ ప్రభుత్వమే అని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మండిపడ్డారు. నెల్లూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన ఈ మేరకు వ్యాఖ్యానించారు. సచివాలయం అనేదే అప్పటి సీఎం జగన్ మరచిపోయారని, స్వయంగా ముఖ్యమంత్రి సచివాలయానికి రాకపోతే మంత్రులు ఎలా వస్తారని ధ్వజమెత్తారు.జగన్ అనుయాయులకు వేల ఎకరాలు కట్టబెట్టి వేల కోట్ల రూపాయలు దోచుకున్న పరిస్థితి చూశామన్నారు. రాష్ట్ర ప్రజల సంపదను ఇష్టమొచ్చినట్లు దోచుకున్నారని మండిపడ్డారు. ప్రశ్నిస్తే దాడులకు తెగబడి బెదిరించారని, వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ఎవరూ ప్రశ్నించడానికి వీల్లేకుండా చేశారని ఆరోపించారు. దీంతోపాటు గత వైఎస్సార్సీపీ హయాంలో విద్యుత్ ఛార్జీలు పెంచడమే కాకుండా వేల కోట్ల నష్టం మిగిల్చారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే ఐదేళ్లపాటు సాగిన విధ్వంస పాలనకు ప్రజలు బుద్ధి చెప్పారన్నారు.రాష్ట్రానికి పోలవరం ప్రాజెక్టు ఎంత ముఖ్యమో అందరికీ తెలుసని, వైఎస్సార్సీపీ నిర్లక్ష్య ధోరణితో ఎక్కడ పనులు అక్కడే నిలిచిపోయాయని ఆనం మండిపడ్డారు. ఈ నేపథ్యంలోనే నిలిచిన నిర్మాణ పనులన్నీ మళ్లీ మొదలుపెట్టే పనిలో ఉన్నట్లు తెలిపారు. పనుల జాప్యం వల్ల నిధులు కూడా ఎక్కువ ఖర్చు చేయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు.రాష్ట్రంలోని శాఖలన్నింటినీ వైఎస్సార్సీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. ఈ నేపథ్యంలోనే గత ప్రభుత్వ దోపిడీపై ఇప్పటికే సీఎం చంద్రబాబు నాలుగు శ్వేతపత్రాలను విడుదల చేసినట్లు ఆయన గుర్తు చేశారు. ఈ క్రమంలో శాంతిభద్రతలపై మరో శ్వేతపత్రం విడుదల చేయనున్నట్లు తెలిపారు. అమరావతి రాజధాని నిర్మాణ పనులు కూడా త్వరితగతిన జరుగుతాయని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు.

## టిడిపి జనసేన బిజెపి కార్యకర్తలు.. వైసీపీ ట్రాప్ లో పడొద్దు.!

**-ప్రజలు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు చట్టాన్ని ఉల్లంఘించ కుండా సంయమనం పాటించాలి.**

**-హెూం శాఖ మంత్రి శ్రీమతి వంగలపూడి అనిత వెల్లడి.**

ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 18:
రాష్ట్రంలో శాంతి భద్రతలకు ఆటంకం కలిగించేందుకు అరాచక శక్తులు ప్రయత్నం చేస్తున్నాయని, అలాంటి వారు ఎవరైనా ఉపేక్షించేది లేదని ముఖ్యమంత్రి అన్నారని మంత్రి శ్రీమతి అనిత తెలిపారు.క్రిమినల్స్ ను దండించే విషయంలో పార్టీలు, కులాలను పరిగణన లోకి తీసుకునే ప్రసక్తే లేదని, శాంతి భద్రతల (లా అండ్ ఆర్డర్) పరిరక్షణ కోసం కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.



## ప్రాణాలకు ముప్పు ఉంది...

### రక్షణ కల్పించాలని కోరిన మదన్ మోహన్.!

**-తన కుటుంబానికి న్యాయం చేయమని కోరినట్లు వెల్లడి.**

**-తనకు బెదిరింపు కాల్స్ వస్తున్నాయని ఆందోళన.**

ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 18:
సస్పెండైన దేవాదాయ శాఖ ఉద్యోగిని శాంతి భర్త మదన్ మోహన్ గురువారం సాయంత్రం ఏపీ హెూంమంత్రి వంగలపూడి అనితను కలిశారు. తన ప్రాణానికి, తన బిడ్డ ప్రాణానికి ముప్పు ఉందని, రక్షణ కల్పించాలని కోరారు. తమ కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. మంత్రి అనితను కలిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... తనను, తన పిల్లల్ని కాపాడుకోవడానికే మీడియా ముందుకు వచ్చానన్నారు. తన కుటుంబానికి న్యాయం చేయమని మంత్రిని కోరినట్లు చెప్పారు.నాలుగు రోజులుగా జరుగుతున్న అంశాలను పరిశీలిస్తున్నట్లు మంత్రి తనతో చెప్పారన్నారు. తప్పు చేసిన వారిని ఉపేక్షించేది లేదని మేడం గ్యారెంటీ ఇచ్చారన్నారు. ఓ సమయంలో ఎమోషనల్ అయి మేడం వద్దనే తాను ఏడ్చానని భావోద్వేగానికి లోనయ్యారు. తనకు గుర్తు తెలియని నెంబర్ల నుంచి బెదిరింపు కాల్స్ వస్తున్నాయన్నారు.తాను అమెరికాలో ఉన్నప్పుడు ఝాన్సీని తన బిడ్డగానే తన భార్య శాంతి చెప్పిందన్నారు. దీంతో ఆ బిడ్డతో ఎమోషనల్‌గా అటాచ్ అయ్యానన్నారు. తనను నయవంచనకు గురి చేశారన్నారు. ఐవీఎఫ్ ద్వారా బిడ్డను కన్నట్లు మొదట చెప్పిందని, ఆ తర్వాత మాటలు



మార్చిందన్నారు. పూర్తిగా ఆరా తీయడంతో అసలు విషయం చెప్పిందన్నారు. ఏ భర్త కూడా బయటకు వచ్చిన తన భార్యపై అపనింద వేయరని గుర్తుంచుకోవాలన్నారు.

# ఘనంగా ప్రారంభమైన రాష్ట్రస్థాయి చెస్ పోటీలు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 18:**
ఆంధ్ర చెస్ సంఘం ఆధ్వర్యంలో,నంద్యాల జిల్లా సంఘం నిర్వహణలో గురువారం నంద్యాలలో రామకృష్ణ పిజి కళాశాల ఆడిటోరియంలో ముని నాగలక్ష్మి స్మారక 19 సంవత్సరాల లోపు రాష్ట్రస్థాయి ఓపెన్ మరియు బాలికల చెస్ టోర్నమెంట్, ముని నాగలక్ష్మి సోదరుడు రాజేష్ సౌజన్యంతో ఘనంగా ప్రారంభమైంది.

నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ జి. రామకృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా, జిల్లా క్రీడా అధికారి నరసింహా రాజు, శాంతినికేతన్ విద్యాసంస్థల చైర్మన్ సుధాకర్ గౌరవ అతిథులుగా పాల్గొని టోర్నమెంట్ ప్రారంభించారు.



ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ చదరంగం మెదడుకు పదును పెడుతుందని,ఈ క్రీడ వలన బాలలలో మానసిక వికాసం కలుగుతుందని, ఏకాగ్రత పెరుగుతుందని అన్నారు.

డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ రెండు రోజులపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయిలో 19 సంవత్సరాల లోపు ఓపెన్ మరియు బాలికల చెస్ ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహిస్తున్నామని, ఇందులో విజేతలుగా నిలిచిన వారు రాష్ట్ర సంఘం తరపున జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీలలో రాష్ట్రంలోని 26 జిల్లాల నుండి క్రీడాకారులు పాల్గొంటున్నారని తెలిపారు .ఆంధ్ర చెస్ సంఘం సంయుక్త కార్యదర్శి ,నంద్యాల జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి, టోర్నమెంట్ నిర్వాహకులు రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులకు వసతి సౌకర్యాన్ని రామకృష్ణ పీజీ కళాశాల హాస్టల్ లలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.శుక్రవారం సాయంత్రం ముగింపు ఉత్సవంలో విజేతలకు పతకాలు, ట్రోఫీలు బేతంచెర్ల పాలిటెక్నిక్ కళాశాల ఓ ఎస్ డి రాజేష్ సౌజన్యంతో బహూకరించడం జరుగుతుందని తెలిపారు.

సభానంతరం డాక్టర్ జి. రామకృష్ణారెడ్డి, జిల్లా క్రీడా అధికారి నరసింహారాజు చెస్ బోర్డు పై పావులు కలిపి చదరంగం పోటీలను లాంచనంగా ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో శాంతినికేతన్ విద్యాసంస్థల చైర్మన్ సుధాకర్, చీఫ్ ఆర్బిటర్ ఉదయ్,ఆంధ్ర రాష్ట్ర చెస్ సంఘం సంయుక్త కార్యదర్శి మరియు జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి, టోర్నమెంట్ నిర్వాహకులు సుజాత,లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్, జోన్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు సోమేశుల నాగరాజు,కోశాధికారి మామిళ్ల నాగరాజు, క్రీడాభారతి ప్రతినిధి నిమ్మకాయల సుధాకర్, జిల్లా చెస్ సంఘం ప్రతినిధులు ఇమామ్, రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన చదరంగం క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సంత మార్కెట్ ని పరిశీలించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ జూలై 18:
ఆళ్లగడ్డ పట్టణంలోని సంత మార్కెట్ను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గురువారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ సొంతమార్కెట్ను పరిశీలిస్తూ మార్కెట్లో ఏమి సమస్యలు ఉన్నాయో కూరగాయలు అమ్మే వాళ్ళతో మాట్లాడి అన్నింటిని తెలుసుకుని వెంటనే మున్సిపల్ కమిషనర్ కు చెప్పి త్వరగా అన్ని పనులు చేయాలనీ చెప్పారు.మార్కెట్లో చాలావరకు చెత్త ఎక్కడపడితే అక్కడ ఉంది చాలా బ్యాడ్ స్మెల్ రావడంతో ఇదంతా క్లీన్ చేసి మార్కెట్ అంతా నీట్ గా ఉండాలని ఎమ్మెల్యే భూమ అఖిలప్రియ పేర్కొన్నారు. మార్కెట్లో ఆవుల బెడద ఎక్కువగా ఉందని కమిషనర్ కి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదని మాకు న్యాయం చేయాలని



కూరగాయల అమ్మే వారందరూ భూమా అఖిలప్రియ గారికి కంప్లైంట్ ఇవ్వడం జరిగింది తక్షణమే కమిషనర్ కు చెప్పి ఆవుల యజమానులను పిలిపించి పంపించాలని ఆదేశించారు.మార్కెట్లో లైట్లు లేవని తాగునిరు సరిగా లేదు అని వాటర్ థాంక్యా ఉన్నా కూడా క్లీనింగ్ అస్సలు చేయట్లేదని ఆ నీరు తాగితే



రోగాలు వస్తాయని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారికి తెలియజేశారు వెంటనే స్పందించి ట్యాంక్ క్లీన్ చేసి లైటింగ్ వేయాలని ఆదేశించారు.

అలాగే మార్కెట్లో అందరికీ మేము అన్ని చేసి పెడతాము కానీ మీరు మాత్రం నాణ్యమైన కూరగాయలే అమ్మాలని నాసిరకం అమ్మితే ప్రజలకు రోగాలు వస్తాయని పేర్కొన్నారు.

# ఆళ్ళగడ్డ అభివృద్ధికి కృషి చేస్తా.

## -ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ

ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ జులై 18: ఆళ్ళగడ్డ లోని పురపాలక సంఘ భవనంలో మున్సిపల్ ఛైర్మన్ డా. రామ లింగారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ హాజరయ్యారు.ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అధికారులు , కౌన్సిలర్లతో కలిసి ఆళ్ళగడ్డ మున్సిపాలిటీ పరిధిలో జరిగిన , నిలిచిన అభివృద్ధి , కాలనిలలో రోడ్లు , డ్రైనేజీ , స్ట్రీట్ లైట్లు , పారిశుధ్యం తదితర అంశాలపై చర్చించారు.నిలిచిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఆళ్ళగడ్డ పట్టణంలో ఇప్పటికీ ఉన్న అన్నా



క్యాంటీన్ ను త్వరలో పునరుద్ధరణ చేస్తామని అలాగే మరొక అన్నా క్యాంటిన్ ను ఏర్పాటు చేస్తామన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఆక్రమణకు గురైన కెనాల్ కాలువ ను పరిశీలించడం జరిగిందని ఎమ్మెల్యే అఖిల ప్రియ అన్నారు.ప్రభుత్వంచే ఎటువంటి అనుమతులు లేకుండా కాలువను ఆక్రమించిన శిల్పా వెంచర్ నిర్వాహకులపై తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు.ఈ కాలువ సాగు నీటి పై దాదాపు 7000 ఎకరాలు ఆధారపడి ఉన్నదని సరైన సమయంలో పొలాలకు సాగునీరు అందక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఎమ్మెల్యే అఖిలప్రియ అన్నారు.ఇలాంటి ఆక్రమణలు ఎక్కడ జరిగినా ఎవరు చేసిన తమ దృష్టికి తీస్కొని రావలని ఎమ్మెల్యే అఖిలప్రియ అన్నారు.ఓటు ఎవరికేసిన పర్లేదు మీ సంక్షేమం కోసమే మేమున్నాం మాది ప్రజా ప్రభుత్వము అని ఎమ్మెల్యే అఖిలప్రియ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కే రామలింగారెడ్డి మున్సిపల్ కమిషనర్ ఏవి రమేష్ బాబు తాసిల్దార్ నజీర్ అహ్మద్, మున్సిపల్ వైస్ చైర్మన్ నాయుక్ రసూల్, అధికారులు , కౌన్సిలర్లు , సీఐ రమేష్ బాబు ఎస్సైలు వెంకటరెడ్డి, నగీన, తదితరులు పాల్గొన్నారు...

# నర్సాపురం ఎంపీడీఓ కుటుంబసభ్యులతో మాట్లాడిన సీఎం చంద్రబాబు.!

ఆంధ్ర ప్రగతి అమరావతి జులై 18:
4 రోజుల నుంచి ఆచూకీ లేకుండా పోయిన నర్సాపురం ఎంపీడీఓ వెంటక రమణారావు కుటుంబ సభ్యులతో సీఎం చంద్రబాబు నాయడు ఫోన్ లో మాట్లాడారు. రమణారావు ఆచూకీ తెలియక నాలుగు రోజుల నుంచి తీవ్ర ఆవేదనలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించారు. రమణారావు చివరిగా ఇంటి నుంచి



వెళ్లేటప్పుడు ఏం చెప్పారు...ఆయన ఒత్తడికి గురవ్వడానికి గల కారణాలు ఏంటి అని సీఎం అడిగి తెలుసుకున్నారు. కొద్ది రోజులుగా వెంకటరమణారావు తీవ్ర ఒత్తిడితో ఉన్నారని.....ఉద్యోగ సంబంధిత విషయాల్లో ఇబ్బంది పడ్డారని ఆయన సతీమణి సునీత తెలిపారు. ఆమెతో పాటు, కుమారుడు సాయిరాంతో సీఎం ఫోన్ లో మాట్లాడారు. గతంలో ఎప్పుడైనా ఏవైనా అంశాలు మీ దృష్టికి తెచ్చారా అని సీఎం అడిగారు. ఘటనపై పూర్తి దర్యాప్తు చేస్తామని సీఎం అన్నారు. నిజాయితీ పరుడు, సమర్థుడైన అధికారి ఆచూకీ లేకుండా పోవడంపై ముఖ్యమంత్రి విచారం వ్యక్తం చేశారు. వెంకట రమణారావు కుటుంబాన్ని ఆదుకుంటామని, ఘటనపై పూర్తి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని సీఎం హామీ ఇచ్చారు. బాధిత కుటుంబం వద్ద ఉన్న పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ నాగరాణి తో కూడా సీఎం మాట్లాడి పలు సూచనలు చేశారు. ఘటనపై లోతుగా దర్యాప్తు జరపాలని ఎప్పటికప్పుడు సీఎం కార్యాలయానికి సమాచారం ఇవ్వాలని కలెక్టర్ ను ఆదేశించారు.

# శాంతి అవినీతికి పాల్పడింది కాబట్టి సస్పెండ్ చేశాం.!

## -దేవాదాయ శాఖమంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి.

ఆంధ్ర ప్రగతి నెల్లూరు జూలై 18:
దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ శాంతిపై వచ్చిన ఆరోపణలపై విచారణ చేసి ఆమెను సస్పెండ్ చేశామన్నారు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి. ఆమె అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు.విశాఖలో విజయసాయిరెడ్డి చేసిన రెవెన్యూ దందాలో న్యాయవాది సుభాష్, శాంతి పాత్ర ఉందని సమాచారం అందిందన్నారు.దేవదాయా శాఖలో సహాయ కమిషనర్ గా ఉన్న శాంతిపై వచ్చిన ఆరోపణలపై విచారణ చేసి సస్పెండ్ చేశామన్నారు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండి ఉంటే సస్పెన్షన్ జరిగేది కాదేమోనని అన్నారు. ఆమెకు రాజకీయ నేతలతో పలు సంబంధాలు ఉన్నాయని.. విధి నిర్వహణలో పలు అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. విజయవాడలో విల్లా కొనుక్కోవాలని కమిషనర్ కు అనుమతి కోసం దరఖాస్తు చేసిందన్నారు. అందుకు కమిషనర్ అనుమతి ఇవ్వలేదని.. అపార్ట్మెంట్ కొనుగోలుకు అనుమతించారని తెలిపారు. విశాఖపట్నంలో విజయసాయిరెడ్డి చేసిన రెవెన్యూ దందాలో న్యాయవాది సుభాష్ ..శాంతి పాత్ర ఉందని తమకు సమాచారం అందిందన్నారు.ప్రభుత్వ భూములతో పాటు దేవాదాయ శాఖ భూములను కూడా అక్రమంగా కొల్లగొట్టారని ఆరోపణలు ఉన్నాయన్నారు. వీటిపై కూడా విచారణ చేస్తున్నామన్నారు. దేవాదాయ శాఖ భూములను 99 సంవత్సరాల లీజుకు కూడా ఇచ్చారని.. నివేదికలు వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి అనుమతితో తదుపరి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

# జనసేన పార్టీ సభ్యత్వం తీసుకుందాం... భద్రమైన భవితవ్యం కోసం..!

## -మనది జనసేన కుటుంబం అని గర్వంగా చెప్పుకుందాం.




ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ జులై 18: క్రియాశీల సభ్యత్వ కార్యక్రమాన్ని ఆళ్లగడ్డ నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో ప్రారంభించిన ఆళ్లగడ్డ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త మైలేరి మల్లయ్య, అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ క్రియాశీల సభ్యత్వ కార్యక్రమం ఈనెల18 నుండి 28 వరకు నిర్వహిస్తామని తెలియజేశారు. జనసేన పార్టీ సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు పార్టీలో ప్రత్యేక గుర్తింపుతో పాటు ప్రమాద రూపంలో గాయపడిన 50 వేల రూపాయలు, ప్రమాదవశాత్తు మరణించిన 5 లక్షల రూపాయలు బీమా వర్తించేలా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు ఈ అవకాశం జనసేన కార్యకర్తల కుటుంబానికి భరోసాగా నిలబడాలని క్రియాశీల సభ్యత్వ కార్యక్రమాన్ని గత నాలుగు సంవత్సరాల నుంచి నిర్వహిస్తున్నారని, ఈ అవకాశాన్ని ఆళ్లగడ్డ నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలు ,వీర మహిళలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. దేశంలో కార్యకర్తల కోసం 5 లక్షల రూపాయలు బీమా వర్తింపజేసే ఏకైక పార్టీ జనసేన పార్టీ అని తెలియజేశారు. కొత్త క్రియాశీలక సభ్యత్వ నమోదుతో పాటు సభ్యత్వ రెన్యువల్ సభ్యత్వ నమోదు చేసుకుందాము, మార్పుకు పునాది వేద్దాం.. కష్టకాలంలో కుటుంబానికి ఆర్థికపరమైన భద్రమైన భవితవ్యానికి భరోసా కల్పించేలా ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేస్తున్నామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు మైలారు శ్రీరాములు, వెంకటసుబ్బయ్య, బ్రహ్మేంద్ర కుమార్, ఆంజనేయులు, శివ, జగదీష్ నాయుడు, శీను తదితరులు పాల్గొన్నారు.

# గురు భక్తికి.. కేరాఫ్ అడ్రస్ ఏకలవ్యుడు.

**మహాభారతంలో విలువిద్యలో అర్జునునికి దీటైన వ్యక్తి ఏకలవ్యుడు.**
**- నేడు ఏపీ ఎరుకల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో**
**ఘనంగా ఏకలవ్యుడు జయంతి వేడుకలు.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 18: భారతదేశ చరిత్రలో రామాయణం, మహాభారతం వంటి చరిత్రలలో గురుభక్తికి కేరాఫ్ అడ్రస్ గా.. ఎరుకలి కులానికి చెందిన ఏకలవ్యుడు పేరు చరిత్రలో స్థిరస్థాయి గా నిలిచిందని.. ఏపీ ఎరుకుల సమైక్య సంస్థ రాష్ట్ర చైర్మన్ సుబ్బరాయుడు, రాష్ట్ర అధ్యక్షులు సుబ్బారావు, నంద్యాల జిల్లా అధ్యక్షులు




నాగార్జునలు అన్నారు. బుధవారం పట్నంలోని ఎన్జీఓ స్ కాలనీలో ఉన్న ఏపీ ఎరుకల సమైక్య సంస్థ జిల్లా కార్యాలయంలో ఘనంగా ఏకలవ్యుడు జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా ఏపీ ఎరుకల సమైక్య సంస్థ నాయకులు ఏకలవ్యుడు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక కార్యాల ఆవరణంలో 300 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మా కుల దైవంగా భావిస్తున్న ఏకలవ్యుడి అడుగుజాడల్లో నడుస్తూ ఎంతో మంది పేద కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. ఇప్పటికే ఏపీ ఎరుకల సమైక్య సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి.. పేద ఎరుకల ప్రజలను ఆదుకున

# షర్మిలను విమర్శిస్తే మీ పదవులు గల్లంతే.!

*(మొదటి పేజి తరువాయి)*
అలాగే రాకేష్ రెడ్డి కూడా షర్మిల వల్ల ఉపయోగం లేదన్నట్లుగా మాట్లాడారు. దీంతో వారి మీద షర్మిల కేంద్ర కాంగ్రెస్ పెద్దలకు ఫిర్యాదు చేశారు. దీంతో కాంగ్రెస్ అధినాయకత్వం ఈ విషయంలో సీరియస్ అయింది. ఏఐసీసీ క్రమశిక్షణా సంఘం దీని మీద చర్యలు తీసుకుంది. అలా షర్మిలను విమర్శించినందుకు ఉన్న పోస్టులు పోయయాని అంటున్నారు. ఈ చర్యతో కేంద్ర కాంగ్రెస్ పెద్దలు తాము పూర్తిగా షర్మిల వైపే అని స్పష్టం చేసినట్లు అయింది. ఏపీలో వైసీపీని నిర్వీర్యం చేసే పనికి షర్మిల మాత్రమే తగిన నేత అని కాంగ్రెస్ నమ్ముతోంది. వైసీపీ ఓటమి పాలు కావడం అన్న తొలి టార్గెట్ షర్మిల ద్వారా సక్సెస్ ఫుల్ గా ఆ పార్టీ సాధించింది. ఇక వైసీపీ నుంచి భారీ ఎత్తున నాయకులను తీసుకోవడంతో పాటు వివిధ జిల్లాలలో కాంగ్రెస్ ని పటిష్టం చేసే కార్యక్రమం అంతా షర్మిల ద్వారానే చేయాలని చూస్తోంది గతంలో ఎన్నడూ లేని విధంగా ఇటీవల వైఎస్సార్ జయంతి వేడుకలను ఏపీలో కాంగ్రెస్ నాయకత్వంలో ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ దానికి తెలంగాణా సీఎం సహా కీలక నేతలను పంపించింది. అలా షర్మిల ఇమేజ్ ని జనంలో పెంచుతూ ఆమె మాత్రమే వైఎస్సార్ వారసురాలు అని రుజువు చేస్తూ ముందుకు సాగుతోంది. కేంద్ర కాంగ్రెస్ నాయకత్వం ఇచ్చిన అండదండలతోనే షర్మిల ఏపీలో దూకుడుగా రాజకీయం చేస్తున్నారు. కానీ వర్కింగ్ ప్రెసిడెంట్లు గా ఉన్న పద్మశ్రీ రాకేష్ రెడ్డి ఈ విషయం ఎంత మేరకు గ్రహించారో తెలియదు, వారు కాంగ్రెస్ కల్చర్ లో భాగంగా అనుకుని పార్టీ ఓడిన తరువాత పీసీసీ చీఫ్ మీద విమర్శలు చేస్తే ఆమెను మారుస్తారు అని భావించారు. కానీ వారి పదవులే పోయాయి.ఒక విధంగా ఇది మిగిలిన కాంగ్రెస్ నేతలకు కూడా హెచ్చరిక అంటున్నారు. షర్మిల ఏపీ వరకూ సుప్రీం అని కేంద్ర కాంగ్రెస్ గట్టిగానే చెప్పినట్లు అయింది.

# టిడిపి జనసేన బిజెపి కార్యకర్తలు.. వైసీపీ ట్రాప్ లో పడొద్దు.!

***(మొదటి పేజి తరువాయి)***సామాన్య ప్రజల జీవనానికి ఎటువంటి ఆటంకం కలగకుండా పోలీసులు రక్షణ కల్పించాలని, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోకుండా సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేశారు. మైనర్ బాలికలపై జరుగుతున్న అత్యాచారాలపై క్షుణ్ణంగా అధ్యయనం చేస్తున్నామని, ఎక్కువగా దగ్గరి బంధువుల ద్వారానే ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు.మహిళా, శిశు సంక్షేమ, విద్యా, పోలీసు శాఖల సమన్వయంతో స్పెషల్ డ్రైవ్ కు కమిటీని నియమించి, విద్యార్థినులతో పాటు తల్లిదండ్రులకు కూడా అత్యాచారా లకు ఆస్కారం ఉన్న కారణాలపై అవగాహన సదస్సులు నిర్వహించ నున్నట్లు మంత్రి శ్రీమతి అనిత తెలిపారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక

శుక్రవారం19 జూలై 2024

# జంప్ రోప్ క్రీడాకారునికి 50వేల ఆర్థిక సహాయం

## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.



ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూలై 18:
జంప్ రోప్ క్రీడలో నంద్యాల జిల్లా నుండి అంతర్జాతీయ స్థాయికి ఎంపికైన జంప్ రోప్ క్రీడాకారుడు రుషి నాగేష్ కు 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అందజేశారు. గురువారం కలెక్టరేట్ ఛాంబర్ లో అంతర్జాతీయ జంప్ రోప్ క్రీడాకారుడు రుషి నాగేష్ కు 50 వేల రూపాయల ఆర్థిక సహాయం చెక్కును అందించే కార్యక్రమంలో జిల్లా క్రీడాభివృద్ధి అధికారి రాజు,రుషి నాగేష్ తల్లిదండ్రులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు జి. రాజకుమారి మాట్లాడుతూ భారతదేశం తరపున అండర్ 14 ఏజ్ కేటగిరీలో ఎంపికై ప్రపంచ ఛాంపియన్ షిప్ లో పాల్గొనేందుకు వెళ్తున్న జంప్ రోప్ క్రీడాకారుడు రుషి నాగేష్ ను అభినందిస్తూ తల్లిదండ్రులు, గురువు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. 2024 సంవత్సరం జూలై నెలలో జపాన్ దేశం కావసాకి నగరంలో జరిగే అంతర్జాతీయ స్థాయి ఛాంపియన్ షిప్ లో రుషి నాగేష్ పాల్గొంటున్న సందర్భంగా నంద్యాల జిల్లా క్రీడా ప్రాధికారిక సంస్థ, కమ్యూనిటీ సోషల్ రెస్పాన్స్ సంయుక్తంగా 50వేల రూపాయల చెక్కులు జంప్ రోప్ క్రీడాకారునికి అందజేశారు. అంతర్జాతీయ స్థాయిలో మంచి ప్రతిభ కనబరచాలని ఆమె శుభాకాంక్షలు తెలిపారు.

# రైల్వే స్టేషన్ ముందు కొత్త రోడ్డు కూడా 40 అడుగుల వెడల్పు చేయాలి.

## -నంద్యాల ఎంపి డా. బైరెడ్డి శబరి



ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 18:
నంద్యాల రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులలో భాగంగా చేపడుతున్న కొత్త రోడ్డు నిర్మాణం కూడా 40 అడుగుల వెడల్పు చేయాలని రైల్వే డి ఆర్ ఎం రామకృష్ణను కోరినట్లు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి డా.బైరెడ్డి శబరి తెలిపారు.గురువారం ఎం పి డా .బైరెడ్డి శబరి ఓ ప్రకటన ద్వారా తెలుపుతూ.. కేంద్ర ప్రభుత్వం నంద్యాల రైల్వే స్టేషన్ లో సుమారు రూ.25 కోట్లతో వివిధ ఆధునీకరణ అభివృద్ధి పనులు చేపడుతోందని, అందులో భాగంగానే రైల్వే స్టేషన్ ముందు నూనెపల్లె - మూలసాగరం వైపు వెళ్లేందుకు ఉన్న 40 అడుగుల ప్రధానరహదారి బదులు ప్రత్యామ్నయంగా పట్టణం వైపు మరో కొత్త రోడ్డు నిర్మాణం 30 అడుగుల వెడల్పుతో చేస్తున్నారని. పట్టణ జనాభా, వాహనాల సంఖ్య పెరిగి ప్రస్తుతం ఉన్న 40 అడుగుల రోడ్డు సరిపోవడం లేదని, నంద్యాల పట్టణ భవిష్యత్ అవసరాల దృష్ట్యా 40 అడుగుల రోడ్డును 60 అడుగులకు విస్తరణ చేయాల్సి ఉండగా ఆ రోడ్డుపై వాహనాల రాక పోకలు నిలిపి కొత్తగా 30 అడుగుల వెడల్పుతో నిర్మాణం చేసే రోడ్డుపై మళ్లించే ఏర్పాట్లు రైల్వే అధికారులు చేస్తున్నారన్న సమాచారంతో రైల్వే డి ఆర్ ఎం రామకృష్ణకు పట్టణ ప్రజల ఇబ్బంది, ట్రాఫిక్ కష్టాలు వివరించామని ఆమె తెలిపారు.ఉన్న 40 అడుగుల రోడ్డే సరిపోక అనేక ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కొంటున్న నంద్యాల రైల్వే ప్రయాణికులకు రోడ్డును వెడల్పు చేయాల్సిన అధికారులు 30 అడుగుల వెడల్పుతో కొత్త రోడ్డు వేయడం ఏమిటని ఎంపి శబరి ప్రశ్నించారు. కొత్త రోడ్డు కూడా కనీసం 40 అడుగుల వరకు వెడల్పుతో నిర్మాణం చేస్తే బాగుంటుందని డి ఆర్ ఎం దృష్టికి తీసుకెళ్ళామని ఎం. పి డా. బైరెడ్డి శబరి వివరించారు. నంద్యాల రైల్వే స్టేషన్ లో త్వరలో రైల్వే అధికారులతో ఆధునీకరణ పనుల పురోగతిపై సమీక్షా చేస్తామని ఆమె తెలిపారు.

# వన్య ప్రాణులను వేటాడుతున్న ఇద్దరు వ్యక్తులు అరెస్టు

## -నాటు తుపాకి మందు గుండు సామాగ్రి స్వాధీనం.



ఆంధ్ర ప్రగతి రుద్రవరం జూలై 18:
రుద్రవరం అటవీ రేంజ్ పరిధిలోని అహోబిలం సెక్షన్ లో గల పావన నరసింహ స్వామి ఆలయ పరిసర ప్రాంతాలలో వన్యప్రాణులను వేటాడుతున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి నాటు తుపాకి మందు గుండు సామాగ్రిని ఫారెస్ట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గురువారం అహోబిలం సెక్షన్ డిప్యూటీ రేంజ్ అధికారి ముత్తుజావలి మాట్లాడుతూ ఫారెస్ట్ రేంజ్ అధికారి శ్రీపతి నాయుడు ఆదేశాల అహోబిలం సెక్షన్ సిబ్బందితో కలిసి ఉదయం 6 గంటలకు దిగు అహోబిలం నుండి బయలుదేరి అహోబిలంలోని పావనరసింహస్వామి గుడి దగ్గరకు చేరుకొని అక్కడ వ న్య ప్రాణులను వేటాడడానికి సిద్ధంగా ఉన్న సవరం పిచ్చయ్య, సవరం వీరయ్య అనేఇద్దరూ వన్యప్రాణి వేటగాళ్లను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి ఒక నాటు తుపాకి మరియు మందు గుండు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇద్దరిపై కేసు నమోదు చేసి కోయిలకుంట్ల మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా మెజిస్ట్రేట్ రిమాండ్ కు ఆదేశించారన్నారు. ఈ దాడుల్లో మొబైల్ పార్టీ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ఎస్ నాగేంద్ర నాయక్, బీట్ ఆఫీసర్లు జి విజయవర్ధన్ వి ఎస్ నాగ హుస్సేనయ్య పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించండి సురక్షితంగా గమ్యం చేరండి




## -వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రతా మరియు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి.
## -జిల్లా ఎస్పీ శ్రీ ఆదిరాజ్ సింగ్ రాణా,

ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 18:
నంద్యాల పట్టణంలోని శ్రీ రామకృష్ణా డిగ్రీ కళాశాలోని ఆడిటోరియంలో నంద్యాల ట్రాఫిక్ పోలీసు వారి ఆధ్వర్యంలో హెల్మెట్ వాడకంపై అవగాహన సదస్సు జరిగినది. ఈ సదస్సుకు ముఖ్య అధితులుగా నంద్యాల జిల్లా అడిషనల్ ఎస్పీ ప్రవీణ్ కుమార్, నంద్యాల డి.ఎస్.పి రవీంద్రనాధ్ రెడ్డి మరియు శ్రీ రామకృష్ణా డిగ్రీ కళాశాల వ్యవస్థాపకుడు రామకృష్ణారెడ్డిలు హాజరయ్యారు. అనంతరం మునిసిపల్ టౌన్ హాలు నుండి ద్విచక్రవాహనాలపై హెల్మెట్ ధరించి ర్యాలీగా బయలుదేరి శ్రీనివాస సెంటర్ వరకు వెళ్ళి అక్కడ హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పించడమైనది. ఈ ర్యాలీ నందు మండల న్యాయ సేవధికార సంస్థ, రెడ్ క్రాస్ సంస్థ వాళ్ళు మరియు ఇతర వాలంటరీ సంస్థలు పాల్గొని ర్యాలీని విజయవంతం చేయడమైనది.

# డెంగ్యూ జ్వరం పై అవగాహన సదస్సు కార్యక్రమం.



ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ జూలై 18:
ఆళ్లగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు కళాశాల అధ్యక్షులు డాక్టర్ శివరామయ్య అధ్యక్షతన డెంగ్యూ జ్వరం పై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ వర్షాకాలంలో జ్వరం, మలేరియా( డెంగ్యూ)వ్యాధులు రావడానికి ఎక్కువగా అవకాశం ఉన్నదని, ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను, మరియు కళాశాల చుట్టుపక్కల ఆవరణలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమ కాటు వలన ప్రజలకు సంక్రమించే వ్యాధుల గురించి, వ్యాధుల నివారణ గురించి విద్యార్థులకు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# గోపురం, ధ్వజస్తంభం నిర్మాణం కోసం భూమి పూజ.



ఆంధ్ర ప్రగతి రుద్రవరం జులై 18:
మండల కేంద్రం రుద్రవరంలోని పడమటి వీధిలో వెలసిన ప్రతాపరుద్ర ఆంజనేయస్వామి గర్భగుడి పై భాగంలో గోపురం మరియుధ్వజస్తంభం నిర్మాణం కోసం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం ఆలయ ప్రధాన అర్చకులు వారణాసి గోపి శర్మ, అర్చకుడు శివ స్వామి ఆధ్వర్యంలో సాంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. కొన్ని వందల సంవత్సరాల క్రితం ప్రతాపరుద్ర మహారాజు నిర్మించిన ఆంజనేయస్వామి గుడి పై భాగంలో గోపురము, ధ్వజస్తంభము లేకపోవడంతో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దల సహకారంతో దాదాపు రూ 5 లక్షల నిధులతో గోపురం నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు లింగం వెంకట రంగనాయకులు శెట్టి, కొల్లం పుల్లయ్య, అల్లడి శేఖర్, ఏరువా కృష్ణమూర్తి, అన్నదాత ఓబులయ్య, గుర్రప్ప, బాలు, శీను, ప్రసాద్,దస్తగిరి, వంకదార శ్రీనివాసులు, పలువురు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కె.ఎన్ నూతన టీ స్టాల్ ప్రారంభోత్సవం చేసిన

## టీడీపి రాష్ట్ర కార్యదర్శి తాతిరెడ్డి తులసిరెడ్డి





ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 18:
నంద్యాల పట్టణంలోని సాయిబాబా నగర్ లో ఖాజా హుస్సేన్ కె.ఎన్ టీ స్టాల్ నూతనంగా ఏర్పాటు చేశారు. ఈ నూతన టీ స్టాల్ షాపును తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతిరెడ్డి తులసి రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం పూల బొకే తో స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం కుటుంబ సభ్యులతో గ్రూప్ ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు కాపు సామాజిక వర్గం నాయకుడు, మాజీ కౌన్సిలర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు చింతల సుబ్బరాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకుడు మాజీ కౌన్సిలర్ కృపాకర్, తిరువీధి మణికంఠ, మరియు టి.టి.ఆర్ అసోసియేట్ సభ్యులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన

## నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 18:
నంద్యాల జిల్లా ఎస్పీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అధిరాజ్ సింగ్ రాణా గురువారం ఆంధ్ర ప్రదేశ్ రోడ్డు మరియు భవనాల శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డి ని మంత్రి నివాసం నందు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.
అనంతరం జిల్లా అభివృద్ధి, మరియు పోలీస్ సంక్షేమం,గంజాయి నియంతరణ, శాంతిభద్రతల పరిరక్షణ తదితర అంశాల గురించి చర్చించడం జరిగింది.

# నంద్యాల జిల్లా కలెక్టర్ ని

## మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ



ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 18:
నంద్యాల జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అధిరాజ్ సింగ్ రాణా నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి ని జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా తెలుసుకున్నారు.

# నంద్యాల జిల్లా కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎన్ఎండి ఫిరోజ్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 18:
నంద్యాల జిల్లా నూతన కలెక్టర్ గా నియమితులైన శ్రీమతి రాజకుమారి గణియా ని మర్యాదపూర్వకంగా వారి కార్యాలయం నందు కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్. ఈ సందర్భంగా నంద్యాల నియోజకవర్గంలోని పలు విషయాలను జిల్లా కలెక్టర్ తో చర్చించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నంద్యాల పట్టణ అధ్యక్షులు మునియార్ ఖలీల్,టిడిపి లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి , షాకీర్ ,అలీ,సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాలకు గ్రహణం పట్టింది బాగు చెయ్యండి

## -జిల్లా నాయకుడు గాలి రవిరాజ్.

ఆంధ్ర ప్రగతి ఆత్మకూరు జూలై 18:



ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలకు గ్రహణం పట్టింది ఆ గ్రహణాన్ని వదిలించాలని సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీ జిల్లా నాయకుడు గాలి రవిరాజ్ డిమాండ్ చేశారు అనంతరం ఆత్మకూరు పట్టణంలోని మండల కార్యాలయం నందు ఆయన మాట్లాడుతూ మండల కార్యాలయం నందు సబ్ రిజిస్టర్, ఫెనష్ ఆఫీస్, ట్రెజరరీ,మొదలగు కార్యాలయాలకు మండల పరిధిలోని చుట్టూ ప్రక్కల గ్రామాల నుండి పలు ఆఫీస్ ల పని నిమిత్తం ఎంతోమంది ప్రజలు వస్తుంటారు అలాంటివారికీ సరైన వసతులు లేవు తేలికపాటి వర్షాల వల్ల బురదలో నడవలేక కింద పడిన సందర్భాలు వున్నాయని వారు ఆరోపించారు ప్రభుత్వ అధికారులకు ఏ మాత్రం చిత్తశుద్ధి వున్నా కార్యాలయాలకు సిమెంట్ రోడ్డు సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

# ప్రజల నుండి వినతులను స్వీకరించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్

ఆంధ్ర ప్రగతి మంగళగిరి జూలై 18:



తెలుగుదేశం పార్టీ కేంద్ర కార ప్రజా సమస్యల వినతులను నేరుగా స్వీకరించి వాటిని పరిష్కారం చెయ్యాలని రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ ఎండి ఫరూక్ సంబంధిత ఉన్నత అధికారులు, జిల్లా కలెక్టర్లు, పోలీసు ఉన్నత అధికారులను ఆదేశించారు.తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రతి రోజు వివిధ సమస్యలతో వచ్చే ప్రజలు నేరుగా మంత్రులతో కలిసి వారి సమస్యలను నేరుగా మంత్రికి విన్నవిస్తే మంత్రి స్థాయి అధికారి తక్షణం సంబంధిత శాఖ అధికారులకు, జిల్లా కలెక్టర్లకు మరియు ఎస్పీలతో ఈ సమస్యలను పరిష్కరించాలని కోరడం జరుగుతుంది.తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో న్యాయ మరియు మైనారిటీ సంక్షేమ రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్, అనంతపురం మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి కలిసి ప్రజా సమస్యలను తక్షణం పరిష్కరించే గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఈ ప్రక్రియ లో భాగంగా తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్రవ్యాప్తంగా 250 మంది ప్రజలు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తేగా రాష్ట్ర మంత్రివర్యులు తక్షణం స్పందించి సంబంధిత శాఖ అధికారులతో, సంబంధిత ఉన్నత అధికారులు, జిల్లా కలెక్టర్లు, పోలీసు ఉన్నత అధికారులతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించాలని వారిని కోరి ఆ అభ్యర్థులను వారి దగ్గరకు పంపి వారి సమస్యలను పూర్తిగా పరిష్కరించుకోవాలని కోరడం జరిగింది.ఈ సందర్భంగా ఎన్ ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. తెలుగుదేశం ప్రభుత్వం ప్రజాసమస్యలను తక్షణం పరిష్కరించేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి సోమవారం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో గ్రీవెన్స్ సెల్స్ ఏర్పాటు చేసి ప్రజా సమస్యల వినతులు స్వీకరించి వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు.అదేవిధంగా తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యలయంలో ప్రతి రోజు మంత్రి స్థాయి అధికారి ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి వినతులను సేకరించి తక్షణం ఆ సమస్యలను పరిష్కారం చూపించవల్సినదిగా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరుగుతుందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు అత్యంత ప్రాధన్యం ఇవ్వడం జరుగుతుందని ప్రజా సమస్యలను పరిష్కరించే ఈ కార్యక్రమం నిర్వీరమంగా కొనసాగుతుందని తెలిపారు.

ఈ సందర్భంగా తమ సమస్యలను విన్నవించుకునేందుకు వచ్చిన సామాన్య ప్రజలు మంత్రి స్థాయి అధికారి ఎన్ ఎండి ఫరూక్ తమ సమస్యలను ఏంతో ఓపికగా విని సానుకూలంగా స్పందించి సంబంధిత శాఖ అధికారులు జిల్లా కలెక్టర్లు ఎస్పీలు ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకురావడంతో తమ సమస్యలు త్వరలో పరిష్కారం అవ్వబోతున్నాయని వారు సంతోషం వ్యక్తం చేసి ధన్యవాదములు తెలియజేశారు.

# కౌలు రైతులకు అవగాహన సదస్సు

ఆంధ్ర ప్రగతి మహానంది, జూలై,18:




మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలో కౌలు రైతుల అవగాహన సదస్సు కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని హాజరై మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వము కౌలు రైతుల శ్రేయస్సు కొరకు , వాస్తవ సాగుదారుకు వ్యవసాయ శాఖ ద్వారా అందించే అన్ని సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరాలనే ఉద్దేశంతో పంట సాగు దారు హక్కు పత్రములను ఇస్తున్నదని తెలియజేశారు. కౌలుకు తీసుకున్న ప్రతి రైతు సి సి ఆర్ సి పత్రాలను తీసుకోవాలని తెలియజేశారు. కౌలు రైతు బ్యాంకు నుండి రుణము పొందుటకు, పంట నష్టపరిహారము పొందుటకు, పంటల బీమా కొరకు మరియు కనీస మద్దతు ధర చెల్లిస్తూ ప్రభుత్వం వారు చేసే పంట కొనుగోళ్లకు ఈ పత్రం ఉపయోగపడుతుందని తెలియజేశారు. తర్వాత సిసి ఆర్ సి పత్రాలను కౌలు రైతులకు అందజేశారు. తహసిల్దార్ రామచంద్రుడు మాట్లాడుతూ ఈ పంట సాగుదారు హక్కు పత్రము కాలపరిమితి 11 నెలలు ఉంటుందని, దరఖాస్తు చేసుకొనుటకు మీ గ్రామ రెవెన్యూ అధికారిని వెంటనే కలవాలని తెలియజేశారు.మండల వ్యవసాయ అధికారి బి నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ.. కౌలు రైతులు వారి ఆధార్ కార్డు మరియు భూ యజమాని ఆధార్ కార్డు, భూ యజమాని పాస్ బుక్కు జిరాక్స్ తో రైతు సేవా కేంద్రంలోని గ్రామ వ్యవసాయ అధికారిని కలవాలని తెలియజేయడం జరిగినది. భూ యజమాని సాగుదారు హక్కు పత్రం పైన సంతకం పెట్టడం వలన అతని భూహక్కులకు ఎటువంటి భంగం కలగదు అని తెలియజేయడం జరిగినది. కౌలు తీసుకున్న రైతుకు పంటపైన మాత్రమే హక్కు ఉంటుందని భూమిపైన ఎటువంటి హక్కు ఉండదని తెలియజేయడం జరిగినది. కౌలు కార్డు ఆధారంగా, కౌలు రైతు పేరు మీదనే పంట నమోదు చేస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీఆర్వో సురేంద్ర, ఏఈఓ శ్రీనివాసరెడ్డి, వీహెచ్ఎ రాజేశ్వరి, కౌలు రైతులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 18:**

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యు) రాష్ట్ర కమిటీ పిలుపు భాగంగా నంద్యాల పట్టణంలో పి డి ఎస్ యు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు షేక్ షాహిద్ ,జిల్లా సహాయ కార్యదర్శి బాలాజీ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

1) ప్రభుత్వ, ఎయిడెడ్, జిల్లా పరిషత్ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలి.
2) కేజీ టు పీజీ ఉచిత విద్యను అందించాలి.
3) పాఠ్యపుస్తకాలు, నోట్బుక్స్, షూలు, బ్యాగ్, సాక్సులు, యూనిఫారాలు విద్యార్థులందరికి పూర్తిస్థాయిలో ఉచితంగా అందించాలి.




4) “తల్లికి వందనం” పేరుతో ఇస్తానన్న 15 వేల రూపాయలు ప్రతి విద్యార్థికి ఎటువంటి కోతలు లేకుండా అందించాలి.
5) పాఠశాలలను, టీచర్ పోస్టులను కుదించే 84, 85, 117 జి.ఓలను రద్దు చెయ్యాలి. 3, 4, 5 తరగతులు
విలీన ప్రక్రియ ఆపాలి.
6) ఖాళీగా ఉన్న 35 వేలు టీచర్ పోస్టులను భర్తీ చెయ్యాలి.
7) ప్రభుత్వ పాఠశాలలకు ఇచ్చే వార్షిక గ్రాంట్లును పూర్తిగా అందించాలి.
8) గుర్తింపు లేని పాఠశాలలను, రద్దు చెయ్యాలి. కార్పొరేట్, ప్రైవేట్ ఫీజుల నియంత్రణ అరికట్టాలి.
9) బైజూస్తో రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందం రద్దు చెయ్యాలి.
10) నూతన జాతీయ విద్యావిధానం (ఎన్.ఇ.పి. 2020) రద్దు చెయ్యాలి.
11) ఎస్.సి, ఎస్.టి. %ఓ% బి.సి. గురుకుల పాఠశాలల్లో కస్తూర్బా బాలికల విద్యాలయాలల్లో ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలి.

లేనిపక్షంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య పిడిఎస్ యు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని వారి హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు నంద్యాల పట్టణ నాయకులు నవీన్,ధను, నామదుల్లా, హరి వంశీ కిరణ్ బాలకృష్ణ నాయక్ బాలు మొదలైన వారు పాల్గొన్నారు

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి.

## -గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి.
## -మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని.



ఆంధ్ర ప్రగతి మహానంది, జూలై 18:
గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు చర్యలు చేపట్టాలని మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని పేర్కొన్నారు.శుక్రవారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ప్రజా ప్రతినిధులు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశాలు ఉన్నాయని, గ్రామాల్లో దోమల నివారణకు, ఫాగింగ్ నిర్వహణ, బ్లీచింగ్ చల్లించడం, డ్రైనేజీ కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, రోగాల నియంత్రణకు, అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులుతగిన చర్యలు తీసుకోవాలన్నారు.చిరుత సంచారంపై ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామన్నారు. అధికారులు కౌలు రైతులకు కార్డులు అందించి, ప్రభుత్వం నుంచి లభించే పథకాలు వర్తించేలా చూడాలన్నారు. పొదుపు గ్రూపులోని సభ్యుల డబ్బులను వాడుకున్న వీవోఏలపై కేసులు పెట్టి, రాబట్టాలన్నారు.ఈ సర్వసభ్య సమావేశంలో తెలియజేసిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రామచంద్రుడు, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, మండల ఉపాధ్యక్షురాలు కుంచెపు లక్ష్మీనరసమ్మ, బండి సరస్వతి, ఎస్సై నాగేంద్రప్రసాద్, మండల విద్యాశాఖ అధికారి రామసుబ్బయ్య, మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి, విద్యుత్ శాఖ అధికారి ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ అస్లాం భాష, తదితరులు పాల్గొన్నారు.

# రహదారుల పెండింగ్ పనులు పూర్తి చేయండి.

## -ఆర్ అండ్ బి, పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూలై 18:
జిల్లాలోని రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్ శాఖ ద్వారా నిర్మిస్తున్న రహదారుల పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ చాంబర్లో ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో రోడ్ల పురోగతిపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 1512 కిలోమీటర్ల రోడ్లు విస్తరించి ఉందని ఇందులో భాగంగా 172 కిలోమీటర్లు ప్యాచ్ వర్క్ రోడ్ల పనులకు 5.48 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు ప్రభుత్వానికి సమర్పించారన్నారు. జిల్లాలో 840 కోట్ల రూపాయలతో 94 పనులు జరుగుతున్నట్లు ఆర్ అండ్ బి ఎస్ఈ కలెక్టర్ వివరించారు. ఇందులో 32 పనులు పూర్తి కాగా, 32 పనులు వివిధ దశల్లో ఉన్నాయని మరో 12 పనులు మొదలు కావాల్సి ఉందని, 18 పనులు ఎస్టిమేట్ స్థాయిలో ఉన్నాయని



కలెక్టర్ కు వివరించారు. నంద్యాల కలెక్టరేట్ నిర్మాణం, బనగానపల్లి బైపాస్ రోడ్డు, ఇతర ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన రోడ్ల పనులకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపామని ఆర్ అండ్ బి ఎస్ఈ కలెక్టర్ వివరించారు.జిల్లాలో పంచాయతీరాజ్ శాఖ ద్వారా నాబార్డ్ కింద 122 కోట్లతో 26 పనులు మంజూరు కాగా ఇందులో 6 పనులు పూర్తికాగా 16 పనులు పురోగతిలో ఉన్నాయని మరో 4 పనులు ప్రారంభ దశలో ఉన్నాయని పంచాయతీరాజ్ ఎస్ఈ కలెక్టర్ నివేదించారు. ప్రధానమంత్రి గ్రామీణ స్వరాజ్ యోజన కింద 23.63 కోట్లతో 15 పనులు మంజూరు కాగా ఇందులో 15 పనులు పూర్తయ్యాయని మరో మూడు పనులు పురోగతిలో ఉన్నాయని కలెక్టర్ కు వివరించారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ రోడ్ల ప్రాజెక్టు కింద 106 కోట్ల రూపాయలతో 54 పనులు మంజూరయ్యాయని ఇందులో 28 పనులు పూర్తి కాగా 20 పనులు పురోగతిలో ఉన్నాయని మరో 6 పనులు ప్రారంభ దశలో ఉన్నాయని కలెక్టర్ కు తెలిపారు. అలాగే 1057 ప్రభుత్వ భవనాల నిర్మాణాలు జరుగుతున్నట్లు కలెక్టర్ వివరించారు. మంజూరై పెండింగ్ లో ఉన్న రోడ్డు భవన నిర్మాణాల పనులు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం త్వరితగతిన పూర్తి చేయాలని పంచాయతీరాజ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఈ శ్రీధర్ రెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ఈ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల కారణంగా విద్యుత్ వినియోగంపై అప్రమత్తంగా ఉండండి.

## -మండల విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి.



ఆంధ్ర ప్రగతి మహానంది జూలై 18:
అల్పపీడనం ప్రభావంతో వర్షాలు కురుస్తాయని, విద్యుత్ వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని మహానంది మండల విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. మహానంది మండలంలో గత కొన్ని రోజులుగా ఎడతెరిపిలేని వర్షాల కారణంగా మీ దగ్గరలో కాని,మీ ఇంటిలో కాని ఎలాంటి విద్యుత్ పరికరాలను ఆరుబయట కరెంటు స్తంభాలను,తడి చేతితో తాకవద్దని తెలిపారు.ఈ వర్షాల దాటికి విద్యుత్ స్తంభాలు విరిగిపడే అవకాశం ఉందని,రైతులు వర్షాల వల్ల పంటపొలాల్లో విద్యుత్ మోటార్లు నీటిలో మునిగి ఉంటాయని, స్టార్టర్ బాక్సులు తడిసి ఉంటాయని,రైతు సోదరులు వాటిని ముట్టుకునే ప్రయత్నం చేయరాదన్నారు.పశువులను మేపేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని,విద్యుత్ స్తంభాలకు కట్టరాదని, ఇంట్లో బట్టలను ఆరేసుకోవడానికి విద్యుత్తు తీగలను వాడరాదని అని తెలిపారు.ఉరుములు, పిడుగులు సంభవించినప్పుడు విద్యుత్ లైన్స్ క్రింద ఉండరాదని,మీ కనుచూపు మేర ఎక్కడైనా విద్యుత్ తీగలు తెగిపడిన వెంటనే మీ ఏరియా కరెంటు ఆఫీసుకి కాని,మీ యొక్క లైన్ మెన్ కు సమాచారం అందించి ప్రమాదాలను నివారించేందుకు సహకరించాలని తెలిపారు.అప్రమత్తంగా లేకపోతే విద్యుదాఘాతానికి గురయ్యే ప్రమాదం ఉందని, విద్యుత్తు సమస్యలుంటే వెంటనే సంబంధిత సిబ్బంది దృష్టికి తీసుకురావాలని విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి కోరారు.

# నాడు నన్ను చంపేందుకు కుట్రపన్నారు.!

**-ఉండిఎమ్మెల్యేరఘురామకృష్ణరాజు సంచలన వ్యాఖ్యలు.**

**-జిల్లా ఎస్పీ కార్యాలయానికి వచ్చిన ఎమ్మెల్యే.**

**-తన ఫిర్యాదుతో పలువురిపై కేసు నమోదైందని వెల్లడి.**

**-తనపై కుట్ర చేసిన సీఐడీ అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్.**

ఆంధ్ర ప్రగతి గుంటూరు జులై 18:
వైసీపీ హయాంలో గుంటూరు సీఐడీ కార్యాలయంలో తనను చంపేందుకు కుట్ర పన్నారని ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు అన్నారు. కానీ మీడియా వల్లనే నాడు బతికిపోయానన్నారు. గురువారం ఆయన జిల్లా ఎస్పీ కార్యాలయానికి వచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... తన ఫిర్యాదు మేరకు సీఐడీ మాజీ డీజీ సునీల్ కుమార్, విజయ్ పాల్, మాజీ సీఎం జగన్, జీజీహెచ్ ప్రభావతి మీద కేసు నమోదు చేసినట్లు చెప్పారు.ఈ కేసుకు సంబంధించిన వివరాలు, పురోగతి తెలుసుకోవడానికి తాను వచ్చానన్నారు. తన దగ్గర ఉన్న సమాచారం అందించడానికి వచ్చానన్నారు. కేసు



నమోదైందని తనపై కుట్ర చేసిన సీఐడీ అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. వైసీపీ హయాంలో తాను సీఐడీ కార్యాలయానికి వచ్చినప్పుడు. అధికారులు బయటకు వెళ్లగానే ఐదుగురు వచ్చి కొట్టారని తెలిపారు. తనను చిత్రహింసలకు గురి చేసి ఏమీ తెలియనట్లు నటించారన్నారు.